క్లుప్తంగా

నకిలీ మందులను విక్రయిస్తే చర్యలు



నాగిరెడ్డిపేట: నకిలీ మందులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డి ఏడీఏ రత్నం సూచించారు. మండల కేంద్రంలోని గోపాల్‌పేటలోని పలు మందులు, ఎరువుల దుకాణాల్లో మంగళవారం ఆమె నాగిరెడ్డిపేట ఏవో విజయ్‌శేఖర్ తనిఖీ చేశారు. దుకాణాల నుంచి సేకరించిన శాంపిల్స్‌ను పరీక్షల నిమిత్తం హైదరాబాదులోని ల్యాబ్‌కు పంపిస్తామని ఆమె వెల్లడించారు.

జీవనోపాధుల కోసం లబ్ధిదారుల ఎంపిక



దోమకొండ: జీవనోపాధుల కోసం మహిళా సంఘాల్లోని సభ్యులను ఎంపిక చేయాలని డీపీఎం రమేష్‌బాబు సూచించారు. మంగళవారం దోమకొండలో నిర్వహించిన మండల సమాఖ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ 377 మందికి గాను ఇప్పటి వరకు 277 మందిని గుర్తించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 8,916 మందిలో ఇప్పటికి 5,556 మందిని గుర్తించామని కార్యక్రమంలో ఏపీఎం రాజు, సీసీలు రమేష్, రామకృష్ణ, అకౌంటెంట్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం ప్రత్యేక పూజలు



పిట్లం: వర్షం కోసం మండలంలోని కంభపూర్‌లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ ఆలయంలోని గర్భ గుడిని నీటితో నింపి మొక్కులు తీర్చుకున్నారు. పాదయాత్రగా వెళ్లి వివిధ ఆలయాల్లో జలాభిషేకం చేసి ఆలయాల్లో పూజలు నిర్వహించారు.

పాత పింఛన్ విధానం అమలు చేయాలి



పిట్లం: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం తహసీల్దార్ రాంమోహన్ రావ్ చేతుల మీదుగా రథయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సీపీఎస్ సంఘం అధ్యక్షుడు రూప్‌సింగ్ పాత పెన్షన్ సాధన సంకల్ప చేపట్టిన రథయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 16 నుంచి 31 వరకు చేపట్టనున్న రథయాత్ర జోగులాంబ ఆలయం నుంచి ప్రారంభమై యాదగిరి గుట్టలో ముగుస్తుందన్నారు.

బస్సుయాత్రను విజయవంతం చేయాలి



ఎల్లారెడ్డిరూరల్: యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈనెల 15 నుంచి జిల్లాలో నిర్వహించనున్న బస్సు యాత్ర విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లాకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన విద్యార్థికి నివాళి



భిక్కనూరు: తెయూ సౌత్ క్యాంపస్ విద్యార్థి శంకర్ చిత్రపటం వద్ద మంగళవారం తోటి విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనారోగ్యంతో శంకర్ సోమవారం మృతి చెందిన విషయం తెలిసిందే. కార్యక్రమంలో సౌత్ క్యాంపస్‌లోని అన్ని విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు నాన్‌టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కోసం ఉద్యమం

- కనీస వేతనాలు అమలు చేయాలని పంచాయతీ కార్మికుల డిమాండ్
- పలుచోట్ల అంబేడ్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేత



బీబీపేటలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్మికులు

సాక్షి, నెట్‌వర్క్: ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు ఈ నెల 6వ తేదీ నుంచి సమ్మె కొనసాగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండల కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను అంబేడ్కర్ విగ్రహాలకు అందజేశారు. కొన్నేళ్లుగా పని చేస్తున్నా ఉద్యోగ భద్రత లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన కారోబార్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సమస్య పరిష్కరించే వరకు సమ్మె చేస్తామని పేర్కొన్నారు.



మద్నూర్‌లో..



భిక్కనూరులో..



దోమకొండలో..



పిట్లంలో సమ్మెలో పాల్గొన్న కార్మికులు



తాడ్వాయిలో..



రామారెడ్డిలో ..



కామారెడ్డిలో కార్మికుల సమ్మెకు మద్దతు తెలుపుతున్న బీఎల్పీ నాయకులు



రాజంపేటలో..

పేదలకు ఇళ్లు నిర్మించాలి



బీఎల్పీ నాయకులతో ర్యాలీగా వెళ్తున్న పేదలు

కామారెడ్డి టౌన్: పేదలకు ప్రభుత్వం ఇళ్లు నిర్మించాలని డిమాండ్ చేస్తూ బహుజన లెఫ్ట్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పేదలు స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. పట్టణంలోని పూలే అంబేడ్కర్ కాలనీలో ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించాలని అంతకుముందు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఎల్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.సిద్దిరాములు, నాయకులు ఆంజనేయులు, వడ్ల సాయి కృష్ణ, గంగమణి, లక్ష్మీమాల, రాధ, స్వప్న, గంగాధర్ పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీపై అవిశ్వాసానికి నోటీసు



ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి వైస్ ఎంపీపీ పెద్దెడ్ల నర్సింలుపై అవిశ్వాస తీర్మానానికి సంబంధించి ఎంపీపీ మాధవి, ఎంపీటీసీలు పార్వతి, శ్రీధర్‌గౌడ్, సంతోష్, ధనావత్ లక్ష్మీ, సుతారి లక్ష్మీలు మంగళవారం ఆర్డీవో శ్రీనుకు నోటీసు అందజేశారు.

పీసీసీ అధ్యక్షుడి దిష్టిబొమ్మ దహనం



లింగంపేట మండలం మోతెలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల కుంభకోణానికి పాల్పడుతోందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపిస్తూ వ్యవసాయానికి 3 నుంచి 8 గంటల విద్యుత్ సరిపోందని అనడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం పలు మండలాల్లో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు.

బోనం ఎత్తిన స్పీకర్ దంపతులు



బాన్సువాడ : బాన్సువాడ పట్టణంలో మంగళవారం ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండగలో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి దంపతులు బోనాలను ఎత్తుకుని ర్యాలీగా వెళ్లి ముత్యాల పోశమ్మకు సమర్పించారు. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం మాట్లాడుతూ రాష్ట్రంలో బోనాల పండగ సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు అంజిరెడ్డి ఎజాస్, శ్రీధర్, మోహన్‌నాయక్, ఆరెకటికె సంఘం నాయకులు రమేష్, శ్రీనివాస్, ఆనంద్, కిషన్ పాల్గొన్నారు.

అయిలాపూర్‌లో..



లింగంపేట: మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన కుర్మ కులస్తులు మత్తడి పోచమ్మకు గంప బోనాలు తీశారు. కుర్మ కులస్తులు ఇంటింట బోనాలు తీసుకొని ప్రధాన వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బోనాలను అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంలో కుల పెద్దలు మల్లయ్య, బైరయ్య, సాయిలు, బాలమల్లు పాల్గొన్నారు.

మద్నూర్‌లో..

మద్నూర్: మండల కేంద్రమైన మద్నూర్‌లో బోనాల పండగను వైభవంగా నిర్వహించారు.

కలుషిత నీరు సరఫరా



ఎల్లారెడ్డిలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేసిన కలుషిత నీరు

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి పట్టణంలోని పలు కాలనీలకు సరఫరా అవుతున్న మిషన్ భగీరథ నీటిలో చెత్తా చెదారంతో పాటు పురుగులు వస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పైపులైన్ లీకేజీ అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కలుషిత నీరు సరఫరా కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గాంధారిలో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ

గాంధారి: గాంధారి జెడ్పీ ఉన్నత పాఠశాల వద్ద మంగళవారం మిషన్ భగీరథ పథకం ఎయిర్ పైప్‌ను గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో పగిలి నీళ్లు వృథాగా పోయాయి. సిబ్బంది వెంటనే స్పందించి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేశారు.



గాంధారిలో పగిలిన మిషన్ భగీరథ పైప్‌లైన్

మొక్కల పెంపంకపై ప్రత్యేక దృష్టి



బంజపల్లిలో మొక్కలను పంపిణీ చేస్తున్న జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్

నిజాంసాగర్: మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ సూచించారు. మంగళవారం ఆయన బంజపల్లిలో హోమ్‌సీడ్ మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీవో అబ్బాగౌడ్, పంచాయతీ కార్యదర్శులు గంగారాం, సంతోష్ పాల్గొన్నారు.

కామారెడ్డి రూరల్: హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కామారెడ్డి ఇన్‌చార్జి ఎంపీపీ ఉర్దొండ నరేష్ కుమార్ అన్నారు. ఇస్రోజివాడి గ్రామంతో పాటు ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్త మమత రాజు, ఉప సర్పంచ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్: మండలంలోని యాచారం గ్రామంలో సర్పంచ్ లత ఇంటింటికీ ఐదు మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అధిక సంతానంతో అనర్థాలు



పిట్లంలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది

పిట్లం: ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది మంగళవారం పిట్లంలో కుటుంబ నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు. చిన్న కుటుంబంతో చింతలేకుండా బతకవచ్చన్నారు. అధిక సంతానంతో అనర్థాలు తప్పవన్నారు. పేదరికం, నిరక్షరాస్యత దేశంలో జనాభా పెరుగుదలకు ప్రధాన కారణంగా మారాయని, సంపూర్ణ అక్షరాస్యత సాధించడం ద్వారా జనాభా పెరుగుదలకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు.

మద్నూర్: జనాభా పెరుగుదలను నియంత్రించాలని ఆరోగ్య బోధకుడు దస్తీరాం పేర్కొన్నారు. డోంగ్లీ మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బంది ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది బస్వరాజ్, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.



డోంగ్లీలో ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పింఛన్ పెంపు



ప్రచారం చేస్తున్న పీసీసీ కార్యదర్శి సుభాష్‌రెడ్డి

ఎల్లారెడ్డి: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వృద్ధాప్య పింఛన్ రూ. 4 వేలు ఇస్తామని పీసీసీ కార్యదర్శి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఎల్లారెడ్డి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా ఇంటింట ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రామారెడ్డి జెడ్పీటీసీ మోహన్‌రెడ్డి, నాయకులు జనార్దన్‌రెడ్డి, అఫీజ్ పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ పేటెంట్ కాంగ్రెస్‌దే

భిక్కనూరు: ఉచిత విద్యుత్ పేటెంట్ హక్కు కాంగ్రెస్‌కే చెందుతుందని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం అయన భిక్కనూరులో విలేకరులతో మాట్లాడుతూ దివంగత సీఎం వైఎస్సార్ హయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత విద్యుత్ అందించినట్లు ఆయన పేర్కొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



బీబీపేటలో సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

సాక్షి, నెట్‌వర్క్: పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన నిర్వాహకులు సమ్మెబాట పట్టారు. మంగళవారం జిల్లాలోని పలు మండల కేంద్రాల్లో ఆందోళన చేపట్టడంతో పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందక విద్యార్థులు ఇంటి వద్ద నుంచి తెచ్చుకున్నారు. ప్రభుత్వం 8 నెలలుగా బిల్లులు చెల్లించడం లేదని కార్మికులు ఆరోపించారు.

ఆధ్యాత్మికం



గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ ఏడాది పాడిపంటలు సమృద్ధిగా పండాలని వారు కోరుకున్నారు.

రేణుకా ఎల్లమ్మకు..



దోమకొండ: మండలంలోని ముత్యంపేట గ్రామంలో రేణుకాదేవి ఏల్లమ్మకు గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాలు తీశారు. కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు నారాగౌడ్, సిద్దాగౌడ్, లక్ష్మినారాయణగౌడ్, కుమార్‌గౌడ్, మురళిగౌడ్, సత్యంగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కిషన్‌గౌడ్, రమేష్‌గౌడ్, నారాగౌడ్, పవన్‌గౌడ్ పాల్గొన్నారు.



భిక్కనూరు: ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీసంతోషిమాతను పలు రకాల కూరగాయలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు లలిత సహస్రనామాలు, మణిద్వీపవర్ణను సామూహికంగా పఠించారు.

సామూహిక కుంకుమార్చన



కామారెడ్డి అర్బన్: పట్టణంలోని తూర్పు హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న శ్రీశారదామాత అమ్మవారి ఆలయంలో సామూహిక కుంకుమార్చన, శ్రీలలిత సహస్రనామ పారాయణం నిర్వహించారు.

ఘనంగా శీతల్ పండుగ



కామారెడ్డి రూరల్: మండలంలోని క్యాసంపల్లి తండాలో శీతల్ పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రకృతి, వన దేవతలకు, సాతి భవానీలను ఆరాధించి పెళ్లికాని అమ్మాయిలు నైవేద్యం పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మాచారెడ్డి మండలంలో..

మాచారెడ్డి: మండలంలోని పలు గిరిజన తండాల్లో గిరి పుత్రులు శీతల్ భవాని మాత వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని గజ్యానాయక్ తండా, కాకుల గుట్ట తండా, మైసమ్మ చెరువు, ఎల్లంపేట, సోమారంపేట, బంజపల్లి తదితర గిరిజన గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు.

సంక్షిప్తం

హమాలీలపై రేషన్ డీలర్ల ఫిర్యాదు

ఎల్లారెడ్డి: గోదాముల నుంచి వచ్చే బియ్యం లారీ నుంచి దించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న హమాలీలపై చర్యలు తీసుకోవాలని రేషన్ డీలర్లు సురేందర్, శ్రీనివాస్, నరేందర్, శ్రీరాములు తహసీల్దార్ సుధాకర్‌కు ఫిర్యాదు చేశారు.

పలువురి బైండోవర్

నస్రుల్లాబాద్: భూమి విషయంలో ఘర్షణకు పాల్పడిన నెమ్లి గ్రామానికి చెందిన బోయి మోహన్, సాయిలు కుటుంబ సభ్యులను ముందస్తుగా తహసీల్దార్ బావయ్య ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

బాన్సువాడ రూరల్: రైతులు బీమా కోసం జూన్ 18లోగా పట్టాదారు పాసుపుస్తకం పొందిన వారు వచ్చే నెల 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఏవో సుధాకర్ సూచించారు.

78వ రోజుకు చేరిన నిరసన దీక్షలు

భిక్కనూరు: మండలంలోని కాచాపూర్ గ్రామంలో ఎంఎస్ఎన్ పరిశ్రమ నుంచి విడుదలయ్యే వ్యర్థాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ వీడీసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు 78వ రోజుకు చేరుకున్నాయి.

పారిశుధ్య పనులపై దృష్టి సారించాలి

నాగిరెడ్డిపేట: వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పారిశుధ్య పనులపై దృష్టి సారించాలని ఎంపీవో శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు. మండలంలోని వదల్‌పర్తి పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.

నోట్ బుక్కుల పంపిణీ

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి పట్టణంలోని జీవదాన్ సేవా సమాజం ఆధ్వర్యంలో పోసానిపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు.

ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు విక్రయిస్తే చర్యలు

గాంధారి: ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు విక్రయిస్తే చర్యలు తప్పవని ఎంఈవో సేవ్లా అన్నారు. గాంధారిలోని ప్రైవేటు పాఠశాలలో పుస్తకాలు విక్రయిస్తున్నారని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సతీష్, నాయకులు రవీందర్ ఎంఈవోకు ఫిర్యాదు చేశారు. దీంతో విద్యావనరుల కార్యాలయం నుంచి ఎమ్మార్పీలు పాఠశాలలో పుస్తకాలు ఉన్న గదికి తాళాలు వేశారు.

గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక



సదాశివనగర్: మండలంలోని పద్మాజివాడి గ్రామాభివృద్ధి కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్రవాటి గంగారెడ్డి, ఉపాధ్యక్షుడిగా మడిపెద్ది శ్రీకాంత్, కార్యదర్శిగా అబిద్ హుస్సేన్, కోశాధికారిగా లోకోటి భాస్కర్ రావు, సహాయ కార్యదర్శిగా అశోక్, మామిండ్ల నర్సింలు ఎన్నికయ్యారు. సభ్యులుగా మోహన్‌రెడ్డి, వెంకటి, కృష్ణప్రసాద్, శ్రావణ్‌రావు, పర్వయ్య, బాలయ్య, మహిబూబ్ ఎన్నికయ్యారు.